## కోడ్ బేళె

కావలసిన వస్తువులు :

బియ్యప్పిండి-రెండున్నర కప్పులు, కొబ్బరి కోరు-ఒక కప్పు, వెన్నపూస-100 గ్రాములు, నూనె-పావుకిలో, తగినంత కారం, ఉప్పు.

ముందుగా కొబ్బరికోరు, బియ్యప్పిండి, వెన్నపూసలలో కారం, ఉప్పు కలిపి ఇంగువ కరగబెట్టిన నీళ్లు చల్లి పూరీలపిండిలా గట్టిగా చేసుకోవాలి. ఈ పిండిని చిన్న చిన్న ముద్దలు తీసుకుని చేగోడీలవలె చుట్టుకోవాలి. బాణలిలో కాగుతున్న నూనెలో సన్న సెగను ఈ చేగోడీలను వేయించుకోవాలి.


— వి. అరుంధతీరావు.

## సామాన్యుని సణుగుడు

స్థితిమీద వెన్నుపోటు పొడిచింది... అనుమానం లేదు.

ఇదంతా జరిగాక మామూలు మనుషులు జీతాలమీద బ్రతికే వాళ్లు— ధరల గురించి ఆందోళన చెందే తరుణమే యిది మరి...'అయ్యో అమ్మో' అంటూ గుండెలు కొట్టుకుంటున్నాయి. అందుకే యిలాంటి ప్రకృతి భీభత్స సమయాల్లో జనాన్ని ఆదుకొనే అవసరం గవర్నమెంటు వారికెంత వుందో, వ్యాపారస్థులకీ, ప్రభుత్వ ఉద్యోగులకీ కూడా అంతే వుంది...వ్యాపారస్థులు 'దాచి దాచి తుదకు దొంగలకిత్తురో దొరలకిత్తురోయన్న' ఫిలాసఫీ పెంచాలి...రైతుకి వచ్చిన ఈ నష్టం 'తీసగాని వానపాలు చేసిన పంట' మీద దుఃఖం ఎంత అపారమైనదో వ్యాపారస్థుల మీద వద్ద 'త్యాగభారం' కూడా ఇప్పుడంత అధికమైంది... అని వాళ్ళు గుర్తించి 'లాభాల'ను లెక్క పెట్టుకోకుండా ధరలు 'మూలిగే నక్కమీద' తాటిపండు పడ్డాన పడకుండా జనాన్ని కాపాడాలి. ఇది చట్టం ద్వారా కన్నా హృదయ పరివర్తన ద్వారా ఎక్కువ సాధ్యం కనుక మనలాంటి సామాన్యులం చేసే జనరల్ అప్పీలు ప్రస్తుతానికదే... రైతుకి ప్రభుత్వ సాయంతో పాటు మన సానుభూతి ఎలాగ వుంటుంది...మన మీద వ్యాపారస్థులకి సానుభూతి ఎంతవరకు వుంటుందో వేచి చూద్దాం.

— పి రా జీ ★




ఆ తెల్లవారుఝామునే 'టూరు' నుంచి రైలు దిగి ఇంటికి వచ్చాడు మూర్తి. ముందు వరండాలో చీకటిగా వుంది. ఆ వరండాలో మంచంమీద పడుకుని వున్న వేణమ్మ లేచి కూర్చుని అడిగింది 'ఎవరూ?'

'నేనేనమ్మా.' అంటూ వెళ్ళి మంచం పట్టెమీద కూర్చుని ఆప్యాయంగా ముంగురులు సవరిస్తూ 'ఇప్పుడు నీ వంట్లో ఎలాగ వుందమ్మా' అని అడిగాడు మూర్తి.

'బాగానే వుంది బాబూ. కానీ నీరసం తగ్గలేదు' అంది వేణమ్మ; కళ్లల్లో నీరూరగా. 'సర్లేమ్మా. రేపు ప్రొద్దుటే డాక్టర్ దగ్గరకి వెళ్ళి చూపించి టానిక్కులు తెస్తానులే' అన్నాడు మూర్తి ఆప్యాయంగా.

'నీ వంట్లో బాగానే వుందా అమ్మా. ఈ రెండు రోజులు కోడలు జాగ్రత్తగా చూసుకుంటూ వుందిగా?' అన్నాడు మూర్తి.

'ఆఁ. నా కోడలుకేం? బంగారు తల్లిరా' అంది సంబరంగా వేణమ్మ. ఆమె కళ్ళు మెరిసేయి.

'వెళ్లు. పడుకో. చలిగా వుంది' అంటు దుప్పటి కప్పాడు మూర్తి మాతృమూర్తికి ప్రేమగా.

చిరుచలిగా వుంది. సన్నగా గాలి వీస్తూ వుంది. ప్రశాంతంగా వుంది. వీధి తలుపు వేసి వుంది. వెనక వరండాలో లైటు వెలుగుతూ వున్నట్టూ, అక్కడ్నించి గుసగుసగా ఏవో మాటలు వస్తున్నట్టు అన్పించింది మూర్తికి.

ప్రక్క సందునించి అటు వయిపుగా వెళ్ళాడు మూర్తి పిల్లిలాగ.

అవును. వెనక వరండాలో లైటు వెలుగుతూ వుంది.

డైనింగ్ టేబులు ముందు ఇద్దరు వ్యక్తులు కూర్చుని వేడివేడి కాఫీ చప్పరిస్తూ మాట్లాడుకుంటున్నారు. అందులో ఒకవ్యక్తి సులోచన. రెండో వ్యక్తి పురుషుడు!

ఆ పురుషుడు అడిగాడు 'మీ అత్తగారు మంచిదేనా?'

సులోచన అంది. 'మంచిదే. కాని జబ్బు మనిషి. సేవలు చేయలేక చచ్చిపోతున్నాను. మా ఆయనది మొండి పట్టు. ఎప్పుడూ

'అమ్మా అమ్మా' అంటూ ఒకటే పారాయణ. ఒకటే సేవలు. అలాగే నన్నూ ఆవిడకి సేవలు చేయమంటారు. ముద్దూ ముచ్చటా లేదు ఒక సినిమా లేదు సర్దా లేదు పాత కాలం మనిషి.'

'ఆవిడ ఆ వూళ్లో కూతురు దగ్గర వుండేదిగా?'

'అవును. ఈయనే వెళ్లి తీసుకుని వచ్చారు జబ్బు పడిందని వుత్తరం రావటం ఈయన పరిగెత్తి వెళ్లి ఆవిడ్ని తీసుకొచ్చి నా నెత్తిన పెట్టటం జరిగాయి! ఓపిక కయినా ఓ హద్దు ఉండద్దూ?'

'ఇప్పుడెలాగ వుంది ఆవిడకి.'

'తగ్గిందిలే ఆ మధ్యన మా ఆడబిడ్డ వుత్తరం రాసింది. అమ్మని పంపించమని. వెంటనే పంపినా బావుండును. ఈయన చాదస్తం. ఆవిడ్ని తెచ్చి నా నెత్తిన పెట్టారు!'

'బావ ప్రేమగా చూసుకుంటాడా నిన్ను?'

'నిజం చెప్పాలంటే ఆయన దేవుడు. అంత మంచి మనిషి దొరకడు. కాని ఈవిడ వచ్చినప్పట్నుంచి మనిషి మారిపోయారు. ఎంతసేపూ 'తల్లి' నామస్మరణే. పిచ్చిగాదూ'

'ఏం? మరి కూతురు దగ్గరకి వెళ్లదా? మీ ఆడబిడ్డకు కూడా పిచ్చి బాగానే వున్నట్లుందిగా?'

'అవును. ఆవిడ మరల నిన్న వుత్తరం రాసింది. 'అమ్మని పంపించు' అని. ఈయన మా అత్తని త్వరలోనే తీసికెళ్లి దిగపెట్టి రావచ్చు. అప్పుడుగాని నా గుండె బరువు దిగదు' నిట్టూర్చింది.

'పోన్లె. ఈ నాల్గు రోజులు మంచిగా ఉండరాదా? ఎట్లాగూ పోయేదేగా?'

సులోచన నవ్వింది. 'ఆ సంగతి నాకు తెలీదా?'

'అన్నట్టు అమ్మ నిన్ను చూడాలని కలవరిస్తోందె వస్తావా?'

'ఇప్పుడు కాదులే. అమ్మ బాగా తిరుగుతూ వుందిరా?'

'ఆఁ అదే తిరగటంలే?'

'ఒరే అన్నాయ్ అమ్మని కాస్త కనిపెట్టి వుండు. జాగ్రత్తగా చూసుకో. వదిన చెంగు పట్టుకుని తిరుగుతూ అమ్మని మర్చిపోయేవు? తల్లి అంటే దైవమురా. తల్లి ఋణం ఎంత తీర్చుకుందామన్నా తీరేది గాదు. ఈ వయసులో ఆవిడ్ని పువ్వులగ చూసుకోవాలి.'

'నాకు తెల్సులేవే' నవ్వాడు అతను.

కాసేపు నిశ్శబ్దం. పైకి కాప్యాయత వర్షిస్తూ వుండే సులోచన మనసులో తన తల్లిమీద ఇంత దుగ్ధ వుందా?!! మూర్తి మనసు బరువుగా అయింది. గుండె ఆలోచనతో కొట్టుమిట్టాడింది

'మరి నేను వస్తానె పండక్కి వచ్చి తీసుకెడ్తాలే బావ పర్మిషన్ ఇస్తాడా?'

సులోచన నవ్వింది. 'ఇవ్వకేం చేస్తార్లె' అంటూ పెదవి విరిచింది.

'సర్లె. వచ్చే గురువారం వస్తా. మరల పని వుందిలె. నువ్వూ తయారుగా వుండు. ఆయన్నుకూడా రమ్మని చెప్పి వప్పించు ఏం?'

'అలాగే.'

అతను లేచాడు.

'అన్నట్టు జయరాం! ఇది అమ్మకి! ఇవ్వు' అంటు చిన్న డబ్బా ఇచ్చింది అతనికి సులోచన.

'ఏమిటిది ?'

'సున్నుండలు' అమ్మకిష్టం. వసెనకి తెలీకుండా ఇవ్వు. తెలిస్తే ఆవిడ చిందులు తొక్కవచ్చు.'

'మరి నే వస్తానూ రయిలుకి టయిమయింది.' అంటు లేచాడు జయరాం.

మూర్తి చెట్లచాటుకి తప్పుకున్నాడు.




జయరాం వెళ్ళిపోయాడు. సులోచన తలుపు వేసింది. మరి గంట తర్వాత సులోచన తలుపు తీసేసరికి మూర్తి వరండాలో కూర్చుని వేణమ్మతో కబుర్లు చెప్తున్నాడు. తెల్లవారింది.

'ఎప్పుడు వచ్చారు ?' మోహనంగా నవ్వింది సులోచన.

'ఇప్పుడే' నవ్వాడు మూర్తి. 'రండి నీళ్లు పెట్టాను. స్నానం చేద్దురుగాని' అంటు లోపలికి నడిచింది. మరల ఆ రోజు హాస్పటల్‌లో చూపించి, వేణమ్మకి టానిక్కులు అవి కొని ఇచ్చాడు మూర్తి. మూర్తి అక్క పేరు శ్యామల. ఆమె నుంచి వచ్చిన వుత్తరం చూసుకున్నాడు. ఒక నిర్ణయానికి వచ్చాడు.

మూర్తి ఆ సాయంత్రమే సులోచన దగ్గర ఆ ప్రస్తావన తెచ్చాడు. 'అమ్మని అక్కదగ్గర దించి వస్తాను. ఇవాళే ప్రయాణం.'

'అదేమిటి ?! అంత తొందరేముంది. ఇంకా కొన్నాళ్ళాగమని రాయండి' అంది.

'మనకి తొందర లేదుగాని అక్కాయికి తొందరవుంది. ఎవరి కన్నతల్లి గురించి వారికి భ్రమవుండటం సహజంగదా. ఆడపిల్లలకి అది ఎక్కువ కూడా. కాదా?'

'భలేవారు. ఏం మాటలవి ?!' అంటు కోప్పడింది సులోచన. ఆ సాయంత్రం అత్తగారు ప్రయాణమయినపుడు బజార్నుంచి పండ్లు తెప్పించి వేణమ్మకి పెట్టి నమస్కారం చేసింది సులోచన. ఎంతో ఆనంద పడిపోయి నోరారా దీవించింది వేణమ్మ. నవ్వు నాపుకున్నాడు మూర్తి.

పదిరోజుల్తరువాత జయరాం వచ్చి సులోచనని పుట్టింటికి తీసుకు వెళ్ళాడు. మూర్తి వెళ్ళలేదు. పండక్కి మూర్తి శ్యామలగారి వూరు వెళ్ళాడు. శ్యామల భర్త సుందరం మంచి మనిషి. ఆ నాల్గురోజులు తల్లిదగ్గర గడిపాడు మూర్తి.

పండుగ తర్వాత తిరిగి వచ్చి చిటచిటలాడింది సులోచన; మూర్తి అత్తవారింటికి రానందుకు 'అర్జంటు పనున్నాయ'ని చెప్పాడు. మూర్తి. సినిమాలకి తీసుకెళ్ళాడు భార్యని. ఒకసారి పిక్నిక్కుకి వెళ్ళారు. చాల ఆనందంగా వుంది. హాయిగా వుంది సులోచనకి. తన భర్త ఎంత మంచివారు! ఎంత మార్పు వచ్చింది!! అనుకుని సంతోషపడింది సులోచన. నిజంగానే మూర్తి ఇటీ

Learn ADMISSION OPEN

**RADIO**

**AT HOME** (ENGLISH, KANNADA & TAMIL MEDIUM)

**Short term Course in Radio Engg. Duration 8 months**
**Transistor Course duration 3 months**
**American Method of Postal Tuition**

Every one has to assemble a radio and IREE supplies Radio Kit, Transistor Kit, Text books, Tools, Printed notes etc., with clear instruction charts. For further details, prospectus, application forms write to Principal, IREE, Southend Road, Bangalore-4 with Re. 1/- M. O. or postal stamps.

**Principal K. L. V. Iyer.**


**చీలమండ బెణికిందా?**



**బాధ నివారణ కోసం అయొడెక్స్ రుద్దటం అవసరం**

ఇతర ఆయింట్‌మెంట్స్ మీకు బాధనుంచి ఉపశాంతిని ఇయ్యవచ్చు. అయొడెక్స్ ఉపశాంతిని ఇస్తూ, బాధను నివారిస్తుంది. దీనిలో అయొడిన్ ఉంది గనక.

కండరాల నొప్పులకూ, కీళ్ళ నొప్పులకూ ఒకే ఒక ఆయింట్‌మెంట్-అయొడెక్స్.






**అయొడెక్స్-మిమ్మల్ని మళ్ళీ చురుకుగా పనిచేసేలా చేస్తుంది.**

లింటాస్-IO DEX.3-75 TL

## సులోచన ఆలోచన

...లి బాగా మారిపోయాడు. సులోచనకి పూర్తిగా వశమయాడు అన్నట్లు నడుస్తున్నాడు.

తర్వాత ఒకసారి శ్యామల ఉత్తరం రాసింది 'అమ్మ నిన్ను చూడాలంటూ వుంది. ఒకసారి వచ్చివెళ్ళు.' అని కాని మూర్తి వెళ్ళలేదు. అందుకని సులోచన ఎంతో సంతోషించింది.

ఈ మధ్య మూర్తికి టూర్లు ఎక్కువయ్యాయి. ఉద్యోగ ధర్మం. పనికాగానే వేగిరా వచ్చి వాలుతాడు. సులోచన కొంగు వదలడు. ఎప్పుడూ సులోచన నామస్మరణే అతనికి.

ఈసారి మూర్తి టూరుకి వెళ్ళి నాల్గు రోజులయింది. అతని కోసం ఎదురు చూస్తూ వుంది సులోచన. లోచన జయరాంకి ఉత్తరం రాసింది.

ఇప్పుడు తన భర్త ఎంతగా మారిపోయిందీ. అతన్ని తను ఎలాగా కొంగున ముడివేసుకున్నదీ—సంసారం ఎంత సంతోష ప్రదంగా సాగిపోతున్నదీ అంతా రాసింది. దర్శిని జాగ్రత్తగా చూసుకోమని హెచ్చరించింది. ఉత్తరం మడిచి అంటించింది. కుర్రవాడికిచ్చి డబ్బాలో వేయమని పంపింది. బయట ఎండ జోరుగా వుంది. ఈ ఎండలో ఈయన ఎక్కడ తిరుగుతున్నారో ఏమో అంటూ మూర్తి మీద జాలిపడి ఆరాటం చెందింది సులోచన మనసు.

సరిగా అప్పుడు-శ్యామలగారి దొడ్లో వేపచెట్టు నీడలో నులక మంచం మీద కూర్చుని—వెంకమ్మగారితోను, శ్యామలతోను, సుందరంతోను ముచ్చటగా కబుర్లు చెప్తున్న మూర్తి లేచి నిలబడి—

'మరి నే వస్తాను' ఈసారి టూరు నాల్గురోజుల వస్తా. అమ్మా, ఆరోగ్యం జాగ్రత్త. శ్యామలా బాబు జాగ్రత్త' అంటూ చెప్పి బయటికి నడిచాడు.

అతన్ని సూర్యుడు తన కిరణాలతో కసిగా పొడిచాడు. అందుకు కారణం తన మాట భర్త లేక భార్య మీదయినా లేక సులోచనా అన్నది తేల్చుకోలేక పోయాడు మూర్తి. అయినా ఆ ఎండని ఓర్చుకొంటూ ముందుకి సాగిపోయాడు. మూర్తి మనసు సులోచన వైపు పరుగులు తీస్తోంది. సులోచన అతని కోసం ఎదురు చూస్తూ వుంటుంది మరి!